
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# సగానికి సగం వర్షార్పణం

మొంథా ఎఫెక్ట్





మహేశ్వరంలో నీటిలో నానున్న తున్న పత్తి పంట

మొయినాబాద్‌లో నేలకొరిగిన వరి పైరు

## అన్నదాతపై ప్రకృతి పగ

రంగారెడ్డి జిల్లాలో వర్షం బీభత్సం
మొంథా రూపంలో మళ్లీ ముంచుడు
రెండు రోజులపాటు ఏకధాటిగా వాన
3 లక్షల ఎకరాల్లో పత్తికి చేటు
పత్తి కాయలు పగిలి మొక్క నుంచే మొలకలు
తుఫాను తాకిడికి నేలకొరిగిన వరిపైర్లు
నష్టాల బాటలో మొక్కజొన్న, కంది రైతులు
పూత, కాయ రాలి కూరగాయల పంటలూ ధ్వంసం
వ్యవసాయశాఖ అధికారులు పత్తాలేకపోవడంపై విమర్శలు
పంట నష్ట పరిహారం కోసం రైతుల వేడుకోలు



మొలకతేలు తున్న పత్తి కాయలను చూసుకుని బావురు మంటున్న రైతులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29 ప్రభాతవార్త :** భారీగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గత రెండు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటల్లోకి భారీగా వరదనీరు చేరింది. భారీగా వరదనీరు రోడ్డుపైకి రావడంతో ప్రధాన రహదారులపై అనేక పట్టణాలు, గ్రామాల్లో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వాయువ్య ఆగ్నేయ బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో తుఫానుగా మారి కోస్తాంధ్రాతో పాటు తెలంగాణ వైపు తమ దిశను మార్చుకోవడంతో ఈదురు గాలులతో బారీగా వర్షాలు కురవడంతో గత రెండు రోజులుగా ఏకదాటిగా కురుస్తున్న వర్షాలకు వ్యవసాయ పంటలు పత్తి, మొక్కజొన్న, వరీ,కూరగాయ పంటలైనా టమాట, వంకాయ, తీగజాతీ కూరగాయలు బీర, కాకర, సోర, ఆకుకూరలు పంటలు పూర్తిగా వర్షపునీటిలో నిండిపోయి దర్శనమిస్తున్నాయి. ఏకదాటిగా కురుస్తున్నా మొంథా తుఫాను వర్షానికి రంగారెడ్డి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ పంటలు దాదాపుగా సగానికిపైగా దెబ్బతిన్నాయనే ఫిర్యాదులు అందుతున్నాయి. కోత సమయంలో పత్తిపంట పూర్తిగా వర్షపునీటితో తడిసిపోవడంతో పత్తి రైతులకు అపారనష్టం వాటిల్లిందని పత్తిరైతులు ఆవేదన మిగతా 3లో

3 **నోటికాడ కూడు నేల పాలైందయ్యా!**
మొయినాబాద్ రైతుల గగ్గోలు



ధారూర్‌లో పొంగుతున్న అలుగు నీరు

## ఉప్పొంగిన వాగులు

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లాలో మంగళవారం ఉదయం నుంచే వాతావరణం ముసురుగా మారింది. బుధవారం కూడా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. షాద్‌నగర్, మాడ్గుల, ఆమన్‌గల్లు, తలకొండపల్లి, నందిగామ మండలాల పరిధిలో తెల్లవారుజాము నుంచి కుండపోత వర్షం కురుస్తోంది. జిల్లాలో వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు భారినష్టం వాటిల్లడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మాడ్గుల మండలంలోని సుద్దపల్లి ప్రధాన రహదారిపై వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఆర్కపల్లి, అందుగుల, అంతంపేట, కుభ్యతాండ, పల్లెతాండ గ్రామాలతోపాటు సుమారు మరో 20 తండాలకు రాకపోకలు నిలిచి పోయాయి. వాగుకు ఇరువైపులా మాడ్గుల పోలీసులు బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. రోడ్డులో ప్రయాణాలు చేయవద్దని సిఐ వేణుగోపాల్‌రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని వితయిపల్లి నుండి కలకొండ గ్రామల మధ్యలో ఉన్న వాగు ఉప్పొంగడంతో వాగుదాటి పాలడైయిరికి పాలు పోయడానికి ఇబ్బందులు పడ్డారు. వాగుదాటిన తర్వత మిగతా 3లో

భారీ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తం
మాడ్గుల మండలంలో 20 తండాల చుట్టూ జలదిగ్బంధం
పాలమూరు జిల్లా కేంద్రానికి రాకపోకలు బంద్
సురసముద్రం చెరువుకు జలకళ
కోట్పల్లి ప్రాజెక్టుకు వరద పోటు
ధారూర్‌లో కొట్టుకుపోయిన ఆర్అండ్‌బి రోడ్డు



రోడ్డు పనుల కోసం ఖనిజాల తవ్వకాల దృశ్యం

## ఖనిజాల ఆదాయం ఖజానాకు రూ.3.43 కోట్లు

రహదారుల నిర్మాణానికి ఖనిజాల వినియోగం
ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు వరకు తవ్వకాలు
మైనింగ్‌శాఖకు వివిధ రూపాల్లో ఫీజులు చెల్లించిన కాంట్రాక్టర్

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** జాతీయ రహదారుల పనులకు తరలిస్తున్న ఖనిజాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. మహబూబ్‌నగర్-చించోలి జాతీయ రహదారి-167ఎన్ పనుల కోసం పెద్దేముల్, యాలాల మండలాల నుంచి గ్రావెల్ (మొరం) తవ్వకాలు చేపట్టారు. ఈ యేడాది ఫిబ్రవరి నుంచి సెప్టెంబరు మాసాంతం వరకు తవ్వకాలు జరిపిన గ్రావెల్ ద్వారా రూ.3.43 కోట్ల ఆదాయం సమకూరింది. ఈ ఖనిజాల తవ్వకాలకు మైనింగ్‌శాఖకు రాయల్టీ, ఎంఎమ్‌ఎఫ్, ఎస్ఎంఈటీ, పర్మిట్ ఫీజుల రూపంలో కాంట్రాక్టర్ చెల్లింపులు జరిపారు. కొడంగల్ - తాండూరు భాగం పనులు దక్కించుకున్న నిర్మాణ సంస్థ రెండేళ్లుగా హైవే పనులు చేపడుతున్నారు. నాలుగు లైన్ల రహదారి విస్తరణ పనులకు గ్రావెల్ ఉపయోగించారు. ఇంకా పలుచోట్ల గ్రావెల్ పనులు చేపట్టాల్సి ఉన్నది. ఫిబ్రవరిలో రాయల్టీ రూ.59.77 లక్షలు, డీఎంఎఫ్ రూ.17.93 లక్షలు, ఎస్ఎంఈటీ రూ.1.19 లక్షలు, పర్మిట్ ఫీజు రూ.47.82 లక్షలు గనులు భూగర్భ వనరులశాఖ ఖజానాకు జమ చేశారు. మార్చి నెలలో రాయల్టీ రూ.11.43 లక్షలు, డీఎంఎఫ్ 3.43 లక్షలు, ఎస్ఎంఈటీ రూ.22 వేలు, పర్మిట్ ఫీజు రూ.9.15 లక్షలు, జూలైలో రాయల్టీ రూ.4.71 లక్షలు, డీఎంఎఫ్ రూ.1.41 లక్షలు, ఎస్ఎంఈటీ రూ.9 వేలు, పర్మిట్ ఫీజు రూ.3.77 లక్షలు సమకూరాయి. సెప్టెంబరు మాసంలో రాయల్టీ ఫీజు రూ.86 లక్షలు, డీఎంఎఫ్ రూ.25.77 లక్షలు, ఎస్ఎంఈటీ రూ.1.71 లక్షలు, పర్మిట్ ఫీజు రూ.68.73 లక్షలు వసూలు అయినట్లు జాతీయ రహదారుల మహబూబ్‌నగర్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఐ.రమేష్ వెల్లడించారు. సదరు నిర్మాణ సంస్థ ద్వారా వచ్చిన ఆదాయం మైనింగ్‌శాఖకు జమ చేసినట్లు వివరించారు. కొద్ది రోజులుగా జాతీయ రహదారుల పనులకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఈ పనులను వెంటనే పున:ప్రారంభించాలని తాండూరు ఎమ్మెల్యే బీ.మనోహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. తాండూరు నుంచి వికారాబాద్ రహదారి పనులు వారం రోజులుగా చేపడుతున్నారు. పదేండ్లుగా మరుగున పడిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే చొరవతో మిగతా 2లో



ఎండిన చెట్లమొద్దులను తొలగిస్తున్న పూర్వవిద్యార్థులు

## చేయి..చేయి కలిపి

ఘట్‌కేసర్‌లో మాజీ ప్రజాప్రతినిధుల ఆదర్శం
పూర్వ విద్యార్థులు, మున్సిపల్ కార్మికులతో కలిసి శ్రమదానం
గురుకుల్ విద్యాసంస్థలో క్లీన్ అండ్ గ్రీన్

**ఘట్‌కేసర్, అక్టోబరు 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ గురుకుల్ విద్యాసంస్థలో బుధవారం పరిశుభ్రత పనులు చేపట్టారు. గురుకుల్ పరిరక్షణ సమితి విజ్ఞప్తి మేరకు మున్సిపల్ కమిషనర్ పంజాల రాజేశ్‌గౌడ్ ఆదేశాలతో పారిశుద్య కార్మికులకు ఉదయం 6 గంటలకు విధులు వేసి పారిశుద్య పనులు చేయించారు. గురుకుల్‌లో గత కొన్ని సంవత్సరాలుగా పేరుకు పోయిన చెత్తా, చెదారం, పిచ్చిమొక్కలు, మద్యం సీసాలను తొలగించారు. మాజీ ప్రజాప్ర తినిధులు, నాయకులు, పూర్వవిద్యార్థులు, వాకర్స్ అసోసియేషన్, యువజన సంఘాల సభ్యులు శ్రమదానం చేసి చెత్త తొలగింపు పనులు చేశారు. మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరెడ్డి పారిశుద్య పనులును పర్యవేక్షించారు.

మాజీ ఎంపిపిలు బండారి శ్రీనివాస్‌గౌడ్, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, గురుకుల్ పరిరక్షణ సమితి కన్వీనర్ అంకం సురేశ్‌కుమార్ యాదవ్‌తో పాటు సభ్యులు గురుకుల్ ఆవరణలోని చెట్ల కింద, తరగతి గదులు, పురాతన, శిథిలావస్థలో ఉన్న భవనాల ఆవరణల్లో కార్మికులతో కలిసి చెత్తను శుభ్రం చేయించారు. గురుకుల్‌లో స్వచ్ఛతా పనులకు మున్సిపల్ కమిషనర్ రాజేశ్, అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా గస్తీ ఏర్పాటు చేసిన ఇన్‌స్పెక్టర్ బాలస్వామికి సమితి కృతజ్ఞతలు తెలియజేసింది. ఈకార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సార శ్రీనివాస్‌గౌడ్, కడప ఈశ్వర్, కందకట్ల మాధవరెడ్డి, సార మురళీగౌడ్, బచ్చు నగేశ్‌కుమార్‌గుప్తా, కందకట్ల సుదర్శన్‌రెడ్డి, ఎం.ఎ.ఖలీల్‌అక్రమ్, పల్లె విజయ్‌గౌడ్, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్లు వస్తున్నారు

జిల్లాకు 330 మంది నియామకం -ఇటీవల సిఎం చేతులమీదుగా నియామక పత్రాలు -త్వరలో మండలాలకు కేటాయింపు -తీరనున్న భూ సమస్యలు

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 29,ప్రభాతవార్త:** జిల్లాలోని భూముల ధరలకు రెక్కలు రావడంతో వివాదాలు కూడా పెరిగిపోయాయి. భూముల హద్దుల విషయంలో ఘర్షణలకు దారితీస్తున్నాయి. ఈ పంచాయితీలకు చెక్ పెట్టడంలో సర్వేయర్లు కీలకం. కానీ ఇన్నిరోజులు సర్వేయర్ల కొరతతో జిల్లా వ్యాప్తంగా భూ కొలతలకు సంబంధించి 3వేలకు పైగా దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అనేకమంది రైతులు కొలతల కోసం ఫీజులు చెల్లించి సర్వేయర్ల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయితే ఈ సమస్య తర్వలోనే పరిష్కారం కానుంది. లైసెన్స్ సర్వేయర్లు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇట్టీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. దీంతో సర్వే సమస్య తీరనుంది. జిల్లాకు 330 మంది సర్వేయర్లు కొత్తగా వచ్చారు. పరీక్ష రాసి శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఇంజనీరింగ్ పూర్తి చేసిన సర్వేయర్లే 70శాతం మంది ఉన్నారు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. సర్వేయర్ల రాకతో భూ సమస్యలు ఇక తీరనున్నాయి. రిజిస్ట్రేషనుకు సర్వేరిపోర్టు తప్పనిసరి కానుంది. భూసర్వే రిపోర్టుతోనే రిజిస్ట్రేషన్ చేయనున్నారు. ఇంకా డిప్యూటీ సర్వేయర్ క్యాడర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. కొత్తగా రిక్రూట్మెంట్ అయితే తప్ప ఈ పోస్టులు భర్తీ అయ్యేందుకు అవకాశముంది.

**తీరనున్న పెండింగ్ సమస్యలు**

సర్వేయర్లు రాకతో పెడింగ్‌లో ఉన్న సమస్యలు ఇక తీరనున్నాయి. జిల్లాలోని 27 మండలాలకు 14 మంది సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు ఉన్నారు. ఒక్కో సర్వేయరుకు రెండు మండలాల బాధ్యత అప్పగించారు. సర్వేయర్ల కొరత కారణంగా ఐకేపీలో పనిచేస్తున్న ముగ్గురిని సర్వేయర్లుగా విధులోకి తీసుకున్నారు.



కందుకూరు, మంచాల, మొయినాబాద్ మండలాల్లో ఐకేపీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెవెన్యూ శాఖలోకి తీసుకున్నాడు. ప్రస్తుతం ఈమూడు మండలాల్లో సర్వేయర్లుగా పనిచేస్తున్నారు. మండల వ్యవస్థ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు కొత్తగా సర్వేయర్లను నియామకం చేపట్టక పోవడంతో సర్వే సమస్య తలెత్తుతోంది. సర్వేయర్లు, సీనియర్ సర్వేయర్లు, డిప్యూటీ సర్వేయర్లు, ఇన్స్పెక్టర్, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఉండాలి. గతంలో ప్రభుత్వ భూములు కొలిచేందుకు ప్రత్యేక సర్వేయర్లు ఉండేవారు. వారు రిటైర్డ్ కావడంతో కొత్తవారిని తీసుకోలేదు. భూముల కొలతల్లో తేడాలను గుర్తించి సరిచేయాలని అనేక మంది రైతులు మిగతా 3లో

**అడుగుకో గుంత ఎప్పటికి తీరేను చింత?** 2



## మొగిలిగిద్ద జడ్పీహెచ్‌కు రూ.10 కోట్లు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్ టౌన్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండలంలోని ఎంతో చారిత్రాత్మకమైన మొగిలిగిద్ద ఉన్నత పాఠ శాలకు ప్రభుత్వం రూ.10 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా నిధులకు సంబంధించిన జీఓ జారీ చేశారు. పాఠశాల కొత్త భవన సముదాయం నిర్మాణానికి ఈ నిధులు కేటాయించారు. గత జనవరి 31న మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ రెడ్డి గ్రామానికి విచ్చేసి స్వయంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఈ నిధులు విడుదల చేసింది. బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డి, ఆచార్య హరగోపాల్, కీర్తిశేషులు మాజీ మంత్రి శ్రీనివాసరావు మాజీ గవర్నర్ సత్యనారాయణరెడ్డి లాంటివారు ఈ పాఠశాలలో పూర్వ విద్యార్థుల కావడం విశేషం. గ్రామస్తుల గ్రామ పెద్దల అభీష్టం మేరకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతో కృషితో పాఠశాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేశారు. మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సందర్భంగా వార్తా ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

## కీసరలో ప్రైవేటు ఆసుపత్రులు సీజ్

**కీసర, అక్టోబరు 29, ప్రభాతవార్త :** దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులను జిల్లా వైద్యాధికారి ఉమాగౌరీ సీజ్ చేశారు.

నిబంధనలకు విరుద్దంగా నడుపుతున్న సుజాత ఆసుపత్రి, భాస్కర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను సీజ్ చేసి పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రథమ చికిత్స పేరిట తెలిసీ తెలియక వైద్యంతో ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే మిషన్, ఫార్మసీ, అబార్షన్‌ల నుంచి చిన్న చిన్న చికిత్సలు చేస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో ఇటీవల అధికారులు తనిఖీలు చేశారు. నకిలీ క్లినిక్‌ల పేరుతో అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి ఉమాగౌరీ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఓ వినోద్, సూపరిండెంట్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థినుల ఆట..పాట** 2
గురుకులంలో ఫ్రెషర్స్‌డే సందడి

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మాజీ సైనికుడు గురునాథ్‌రెడ్డి**

**దోమ, అక్టోబరు 29, ప్రభాత వార్త:** దోమ మండలములో కురిసిన వర్షాలకు పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రాకొండ గ్రామానికి చెందిన మాజి సైనిక ఉద్యోగి గురునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భముగ ఆయన మాట్లాడుతూ తుఫాన్ వర్షాల వల్ల పత్తి, మొక్కజొన్న, వరి, కందిపంటలు పూర్తిగా పంటనష్టం జరిగిందని అన్నారు. కొందరు రైతులు కేవలం పంటల మీద ఆధారపడి జీవిస్తున్నారని అలాంటి రైతులను ప్రభుత్వం పరిశీలించి వెంటనే ఆదుకోవాలని కోరారు. పంట నష్టంజరిగితే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్తితి ఉన్నదని అందుకు రైతులను ఆదుకునే బాధ్యత ప్రభుత్వాలపైన ఉన్నదని గుర్తు చేశారు .ఎంఎల్ఏలు, ఎంపిలు, ప్రజాప్రతినిదులు తమ నెల వేతనాన్ని నష్టపోయిన రైతు సహాయార్థం కోసం ఇవ్వాలని కోరారు.

## వాగులో కొట్టుకుపోయిన వ్యక్తిని కాపాడిన గ్రామస్తులు

**తాండూరు, అక్టోబరు 29, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా తాండూరులో ఉధృతంగా ప్రవహిస్తున్న కాగ్నా నది వాగులో కొట్టుకుపోతున్న వ్యక్తిని గ్రామస్తులు గమనించి తాళ్ల సహాయంతో వ్యక్తిని కాపాడి ఒడ్డుకు చేర్చారు. ఈ సంఘటన మండలంలోని వీర్‌శెట్టిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. యాలాల మండలం అగ్గనూర్ గ్రామానికి చెందిన నర్సయ్య అనే వ్యక్తి కాగ్నానదిలో కొట్టుకుపోతు కనిపించాడు. వీర్‌శెట్టి గ్రామ సమీపంలో వాగులో కొట్టుకుపోతూ చేతులు ఎత్తి ప్రవాహంలో మునుగుతూ కనిపించడంతో గ్రామస్తులు గమనించి అప్రమత్తమయ్యారు. వాగులోకి దూకి నర్సయ్యను పట్టుకునే ప్రయత్నం చేశారు. వాగులోకి తాడు విసిరి నర్సయ్యను ఒడ్డుకు చేర్చారు. వెంటనే 108కు సమాచారం అందించి తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. నర్సయ్యకు ప్రాణాపాయం తప్పడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపినా.. గ్రామస్తులు, యువకులు చేసిన సాహసానికి పలువురు అభినందనలు తెలిపారు.

### తెలంగాణ మైనార్టీ కమిషన్

## మాజీ చైర్మన్ కమ్రోద్దీన్ మృతి

**ధారూరు, అక్టోబరు 29, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర మాజీ మైనార్టీ కమిషన్ మాజీ చైర్మన్ కమ్రోద్దీన్ బుధవారం మృతి చెందారు. 2018లో ప్రభుత్వం ఇతనిని మైనార్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించింది. ఇత ను ధారూర్ మండల కేంద్రానికి చెందినవారు. గురువారం ఇతని అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

## బ్లాక్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ సమావేశం వాయిదా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఈ నెల 30వ తేదీన (గురువారం) జరగవలసిన బ్లాక్ లేవల్ బ్యాంకర్స్ సమావేశం వాతావరణం పరిస్థితి వల్ల వాయిదా పడినట్లు మేడ్చల్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శివప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన పేర్కొంటూ ప్రతి కూల వాతావరణం వల్ల గురువారం జరిగే సమావేశం వాయిదా పడినట్లు, మళ్లీ సమావేశాలు నిర్వహించే విషయాన్ని తేదీని తెలియజేస్తామని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈ నెల 31న మెడికల్ ఆఫీసర్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

**..డిఎంఅండ్‌హెచ్‌ఓ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఈ నెల 31వ తేదీన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మెడికల్ ఆఫీసర్ పోస్టులకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి. ఉమాగౌరి సూచించారు. మేడ్చల్ జిల్లాలోని బస్తీదావాఖానాలో మెడికల్ ఆఫీసర్స్ 4పోస్టులు ఖాళీగ ఉన్నందున వాటిని కాంట్రాక్టు పద్దతిలో నియమించటం జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తు ఫారంతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు. అర్హత కల్గిన వారు 18నుంచి 44సంవత్సరాల మధ్య వయస్సులో ఉన్న వారు ధరఖాస్తులు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో 31న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు ఉంటాయని ఆమె వివరించారు. పూర్తి చేసిన ధరఖాస్తుతో పాటు ఒక ఫోటోతో జత చేసి డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మరిన్ని వివరాలకు డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో సంబంధిత అధికారులను సంప్రదించవచ్చన్నారు.

## ఇళ్ళు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం పంపిణీ

**కొడంగల్, అక్టోబరు 29, ప్రభాత వార్త:** కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో భాంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ చెక్కులను పంపిణీ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కొడంగల్‌లో కొలువైన శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ విస్తరణలో భాగంగా దేవాలయ అభివృద్ధికి సంభందించి ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు నష్ట పరిహారంగా చెక్కులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కొడంగల్ మున్సిపల్ కమీషనర్ బలరాం నాయక్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మండల బిఆర్ఎస్ నాయకులు సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్‌రావును పరామర్శించి ఆయన తండ్రి సత్యనారాయణ మృతి పట్ల సంతాపం తెలిపిన దృశ్యం

## హరీశ్‌రావును పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**శామీర్‌పేట, అక్టోబరు 29, ప్రభాత వార్త:** శామీర్‌పేట మండల బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పితృవియోగం జరగటంతో ఆయనను పరామర్శించి తండ్రి సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. బుధవారం శామీర్‌పేట నుంచి మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు నివాసంకు వెళ్లి ఆయన తండ్రి సత్యనారాయణ మృతిపట్ల బిఆర్ఎస్ నాయకులు పలువురు చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆ తరువాత ఎమ్మెల్యే టి.హరీశ్‌రావును వారు పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట సొసైటీ వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్య యాదవ్, మాజీ ఎంపిపి దాసరి ఎల్లుబాయిబాబు, జిల్లా నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు డి.నవీన్‌ముదిరాజ్, బిఆర్ఎస్ యూత్ నాయకులు పవన్‌ముదిరాజ్, నాయకులు బద్రీముదిరాజ్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# అడుగుకో గుంత ఎప్పటికి తీరేను చింత ?



కెరెల్లి గ్రామం వద్ద అధ్వానంగా మారిన రోడ్డు

నాగారం నుంచి మోమిన్ కలాన్ వెళ్ళే దారిలో గుంతలు

- ధారూరు మండలంలో రహదారుల దుస్థితి
- తండాల ప్రజలకు తీవ్ర అగచాట్లు
- పలుచోట్ల నిధులు మంజూరైనా ప్రారంభంకాని పనులు
- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమా?
- చెప్పుకోవటానికే సిఎం సొంత జిల్లా.. స్పీకర్ సొంత నియోజకవర్గం
- రాజకీయ ప్రాధాన్యత ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరమే
- అధికారులకు చలనం లేకపోవడంపై మండిపడుతున్న స్థానికులు

**ధారూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల రోడ్లు అధ్వానంగా మారాయి. రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటిస్తున్నా గ్రామాలలో దశాబ్దాల నాటి రోడ్ల రూపురేఖలు మారటం లేదు. ధారూర్ మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ నుంచి అంపల్లి చౌరస్తా వరకు, నర్సాపూర్ గేటు నుంచి గ్రామం వరకు, ఎబ్బ నూరు నుంచి బైపాస్ ము న్నారు సోమరం, నాగారం నుంచి మోమిన్ కలాన్, గురుదోట్ల, పిసిఎం తండాతో పాటు పలు గ్రామాలకు దారితీసే మార్గాలు ఏ మాత్రం రాకపోకలకు యోగ్యంగా లేవు. అడుగుకు ఒక గుంత చొప్పున అధ్వానంగా ఉండటంతో వాహన చోదకులకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోంది. రాత్రి సమయంలో ఈ అగాధాలు కనిపించక ప్రమాదాలకు గురువుతున్నారు. ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లానే కాకుండా నియోజకవర్గానికి అసెంబ్లీ స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తుండటం ఈ ప్రాంతానికి రాజకీయంగా అత్యంత ప్రాధాన్యత ఉంది.

**రూ.90 కోట్లు మంజూరు చేసినా...**

ధారూర్ మండల పరిధిలోని ధారూర్ స్టేషన్ నుంచి వయా అంపల్లి చౌరస్తా, నాగారం, మోమిన్ కలాన్ మీదిగా వికారాబాద్ వరకు రూ.90 కోట్లతో నూతన డబుల్ రోడ్డు మంజూరు అయింది. రోడ్డుకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శంకుస్థాపన చేశారు. కానీ ప నులు మాత్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేవు. అయితే మండల కేంద్రం నుంచి దోర్నాల మీదుగా అంపల్లి. గురుదొట్ల, నాగారం, మోమిన్ కలాన్, కుమ్మరిపల్లి, యాలాల్ మండల పరిధిలోని రస్నాం పగిడియన్ తదితర గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి కావడంతో కంకర తేలి గుంతలు ఏర్పడ్డాయి. ఈ రోడ్డుపై ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు ఎన్నో ప్రమాదాలకు గురయ్యారు. పక్కల ఎండి చెట్ల పొదలు రోడ్డుపైకి రావడం వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా మారింది.

**ప్రమాదానికి పిలుపులుగా ఆ మలుపులు**

నర్సాపూర్ గేట్ నుంచి గ్రామం వరకు 2 కిలో మీటర్ రోడ్డు ఉంది. రోడ్డు మొత్తం కంకర తేలి, గుంతలు ఏర్పడ్డాయి. గ్రామస్తులు పలు సార్లు రోడ్డు కోసం దరఖాస్తులు చేసిన ఫలితం లేకుండా పోయింది. రోడ్డుపై మొత్తం చెట్లు, మలుపులు ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నరకప్రాయంగా సోమరం బైపాస్ రోడ్డు**

మండల పరిధిలోని ఎబ్బ నూరు నుంచి ము న్నారు సోమారం బైపాస్ వెళ్ళే రో డ్డు కంకర తేలింది. పొలానికి వెళ్ళే రైతులు నరకం చూస్తున్నారు. కొంచెం ఆదమరిస్తే మాత్రం ప్రమా దాలు జరుగుతునానాయని రైతులు వాపోతు న్నారు. అనంతగిరిలోని బుగ్గ రామేశ్వరం దేవాల యానికి వెళ్లడానికి ఆ రోడ్డు నుంచి ప్రయా ణిస్తుంటారు. దీంతో ఆ రోడ్డు ఎప్పటికీ రద్దీగా ఉంటుంది.



**ఎన్నికల ముందు హామీ ఇచ్చారు -కాశీరాం, నర్సాపూర్**

కంకర తేలి, గుంతల రోడ్లతో ని త్యం ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నికలకు ముందు రోడ్డు వేస్తా మని చెప్పినా నేటికీ రోడ్డు బాగు చేయలేదు. వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు సైతం దెబ్బతింటున్నాయి. విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి సైతం ఇబ్బంది అవుతుంది. స్పీకర్ దృష్టికి సైతం తీసుకువెళ్లాం. అయినా నిధులు మంజూరు



నర్సాపూర్‌కు వెళ్లే రోడ్డు దుస్థితి



శామీర్‌పేట పెద్ద చెరువు వర్షాలతో ఇటీవల నిండి కొత్త నీరు చేరుతూ జలకళ కనిపిస్తున్న దృశ్యం

## జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం

### ..మరో రెండు రోజుల పాటు వర్షాలు..?

### ..వరి కోతల సమయంలో తుఫాన్.. అకాల వర్షాలతో ఆందోళనలో రైతాంగం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా వర్షం ఎడ తెరిపి లేకుండ కురిసింది. మొంథా తుఫాను ప్రభావం వల్ల జిల్లా వ్యాప్తంగా బుధవారం ఉదయం నుంచి రాత్రి వరకు నిరవధికంగా వర్షం కొన్ని సార్లు ముసురుగా, మరి కొన్ని సార్లు భారీ వర్షం కురిసింది. తుఫాన్ వల్ల వాతావరణం పూర్తిగ మారిపోయింది. చల్లటి ఈదురు గాలులతో కూడిన వర్షం పడటం గ్రామాలు, పట్టణాలు అన్ని కూడ బురదమయంగ మారాయి. ఈ సారి గతంలో ఎన్నడు లేని విధంగ వర్షాలు అతిభారీ వర్షాలు కురిసి అన్ని చెరువు, కుంటలు నిండిన సంగతి తెలిసిందే. మళ్లీ తుఫాన్ రావటంతో మళ్లీ వర్షం కురవటంతో చెరువు, కుంటల్లోకి మరింత కొత్త నీరు చేరుతుంది. జిల్లా వ్యాప్తంగా కొన్ని చెరువు, కుంటలు, వాగులు ఇప్పటికీ జళకళతోనే ఉన్నాయి. మొంథా తుఫాన్ వల్ల నిరవధికంగా కురుస్తున్న వర్షంతో ప్రజలు చాలా మంది ఇబ్బందులు పడ్డారు. చాలా మంది వర్షంతో ఇళ్లకే పరిమితం అయ్యారు. కొందరు మాత్రం తమ విధులకు వర్షంలోనే వెళ్లటం జరిగింది. బుధవారం మాత్రం పలు చోట్ల ఓ మోస్తరు వర్షం కురిసింది. ఒకటి రెండు రోజులు భారీ వర్షం కూడ పడవచ్చని కూడ వాతావరణ శాఖ, తుఫాన్ ప్రభావంతో తెలుస్తుంది. పంటలు చేతికి అందే సమయంలో తుఫాను రావటంతో రైతాంగం అంత కూడ ఆందోళనలో పడింది. ఇక వారం, పదిహేను రోజుల్లో వరి కోతలు వచ్చే అవకాశం ఉందని ఈ సమయంలో తుఫాన్‌ను రావటం వర్షాలు కురుస్తుండటంతో రైతులను కలవరపరుస్తుందని చెప్పవచ్చు. కొన్ని వరిపొలాలు కోతలకు రావటంతో కొన్ని గ్రామాల్లో వరికోతలు ప్రారంభం కావటం జరిగింది.

ఇక చాలా గ్రామాల్లో మాత్రం మరో వారం పదిహేను రోజుల్లో వరి కోతలకు వెళ్లే అవకాశం ఉందని రైతులు చెబుతున్నారు. వర్షాల వల్ల వరిపంటలు, వరిధాన్యం తడిసి కూడ నష్టం జరిగే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఓ వైపున జిల్లాలో ఇప్పటికే రెండు చోట్ల వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది.

మరి కొన్ని గ్రామాల్లో త్వరలోనే ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. వరిపంటలు వేసిన రైతుల్లో మాత్రం ఈ తుఫాన్ ప్రభావం కలవరపెడుతుందని స్పష్టం అవుతుంది. ఈ తుఫాన్ వల్ల పిల్లలు, వృద్దులు ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. ఈ తుఫాన్ వల్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున పిల్లలు, వృద్దులు ఇళ్ల నుంచి బయటకు వెళ్లకుంటేనే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. జిల్లాలోని నిరవధికంగా కురిసిన వర్షంతో కొంత వరకు ప్రజలు ఇబ్బందులు పడినట్లు చెప్పవచ్చు. తుఫాన్ వల్ల ప్రజలు అప్రమత్తంగానే ఉంటే మరింత మంచిదని పలువురు భావిస్తున్నారు.

# గురుకులంలో ఘనంగా ఫ్రెషర్స్‌డే

**శామీర్‌పేట, అక్టోబరు 29, ప్రభాత వార్త:** తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఫ్రెషర్స్‌డే కార్యక్రమం ఘనంగా జరిగింది. బుధవారం శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే సందర్భంగ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగ ఆ కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.చేతన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందు ఉండాలని సూచించారు.

ఫ్రెషర్స్‌డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థినిలు ఫ్రెషర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా పండుగ వాతావరణంలో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపల్ ఎ.చేతనతో పాటు అకాడమిక్ వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ వి.మేఘ స్రవంతి, కల్చరల్ కోఆర్డినేటర్స్ జి.ధనవేణి, అంతుల్, అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు.




శామీర్‌పేటలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్‌డే సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమం జరిగిన దృశ్యం

# కన్నుల పండువగా దేవతామూర్తుల ప్రతిష్టాపన

**కీసర, అక్టోబరు 29, ప్రభాత వార్త:** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఎస్‌వి నగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 8లో శ్రీ లక్ష్మీ గణపతి అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం శ్రీ కోదండ రామాంజనేయ స్వామి శ్రీ వల్లి దేవసేనా సహిత సుబ్రహ్మణ్య స్వామి, నాగబంధ ,మృత్యుంజయ, మేధా దక్షిణామూర్తి, అభయాంజనేయ, నవగ్రహ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి పూజా, పుణ్యాహవచనం, రుద్రాభిషేకం, రుద్రహోమం ,చండీ పారాయణాలు. చండీ హోమం, గర్తన్యాసం, యంత్ర ప్రతిష్ట నేత్రోన్మీలనం ,బలిహరణ, ప్రాణప్రతిష్ట, కళాన్యాసం, కుంభాభిషేకం, పూర్ణాహుతి, శాంతి కళ్యాణం ,అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. సప్త సహస్రాధిక ప్రతిష్టాపనాచార్యులు జక్కి కృష్ణావధాని, నరహరి అవధాని, పిరాట్ల హేమాదుర్గా రామక్రిష్ణ శర్మ, హరిపవన కుమార శర్మలచే వింశతి (20) సంఖ్యాక ఋత్విగ్వరేణ్యులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎంవి ఎల్ఎన్ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, సహాయకులు జమ్మలమడక శ్రీ రమణ శర్మ, ఆలయ అధ్యక్షులు దాచా శ్రీనివాస్ గుప్తా, ఎర్రం ఈశ్వరయ్య గుప్తా, లింగా నాగేంద్రగుప్తా, పివివి సత్యనారాయణ, నరసింహ్మా స్వామి గౌడ్, గంగిరెడ్డి నరేందర్‌రెడ్డి, మారెళ్ల వెంకటేశ్వర్‌రావు, నర్సింహ్మా స్వామి గౌడ్, ఆంజనేయ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.




నాగారం ఎస్వి నగర్ కాలనీలో విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం

### మూడుచింతలపల్లి నుంచి లక్ష్మాపూర్ తండా వరకు

# రోడ్డు మరమ్మతు పనులకు నిధులు మంజూరు చేయాలి

**మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన నాయకులు**

**శామీర్‌పేట, అక్టోబరు 29, ప్రభాత వార్త:** మూడుచింతలపల్లి నుంచి లక్ష్మాపూర్‌తండ గ్రామం వరకు రోడ్డు మరమ్మతు పనుల కోసం, అదే విధంగ లక్ష్మాపూర్ గ్రామం నుంచి రామలగుట్ట వరకు సిసి రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని మూడుచింతలపల్లి మండల నాయకులు మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం నుంచి బిజెపి నాయకులతో పలువురు నాయకులు కలిసి ఎంపి ఈటల నివాసంకు వెళ్లి ఆయా రోడ్డుల నిర్మాణంకు నిధుల మంజూరు కోసం వినతిపత్రాన్ని వారు అందజేశారు. వర్షాలతో రోడ్డు అధ్వాన్నంగా మారిందని ఆ రోడ్డుల మరమ్మతు పనుల కోసం నిధులు మంజూరు చేయాలని వారు ఎంపి ఈటల రాజేందర్‌కు కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, మూడు చింతల పల్లి మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్, మండల బిజెపి నాయకులు ఎన్.దయాకర్, విజయలక్ష్మి, రాకేశ్, వెంకటేశ్, అరుణ్, పాల్గొన్నారు.



## ప్రేమ జంట ఆత్మహత్య

**రంగారెడ్డి, అక్టోబరు 29, ప్రభాత వార్త:** మంచాల మండలం ఆగపల్లిలో బుధవారం యువకుడు మంకు నాగరాజు (22)చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగరాజు స్వస్థలం ఆరుట్ల కాక రెండు రోజుల క్రితం ఇదే గ్రామానికి చెందిన పంబాల నందిని అనే యువతీ కూడా ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. వీరిద్దరి ఆత్మహత్యకు కారణం ప్రేమే అని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. నందిని మృతికి కారణం గా భావించిన నాగరాజు బుధవారం విగత జీవిగా మిగిలాడు. ఆరుట్ల లో యువతి నందిని మృతిని మరువక ముందే నాగరాజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వీరిద్దరి మృతికి క్షణికావేశమే అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాగరాజు మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రియురాలు ఆత్మహత్యతో మనస్థాపం చెంది ఆత్మహత్యకు పాల్పడ్డట్టు మృతుడి సోదరుడు మహేందర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## ఖజానాకు రూ.3.43 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

పున:ప్రారంభమైనాయి. ముందుగా తాండూరు ఖాంజాపూర్ గేటు నుంచి పెద్దేముల్ మండలం మన్‌సాన్‌పల్లి వరకు 18 కిలోమీటర్ల పనులు చేపడుతున్నారు. సుమారు నెల రోజుల్లో మూడు లేయర్ల త్రీలేన్ పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే విశ్వాసం వ్యక్తం చేశారు. జాతీయ రహదారుల పనులకు గ్రావెల్ జీరోగా రవాణా చేసినట్లు కొంతమంది పని గట్టుకొని ప్రచారం చేశారని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. అక్రమంగా గ్రావెల్ రవాణా చేస్తే రూ.3.43 కోట్ల ఆదాయం ఎలా వస్తుందని ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురదజల్లే వారికి దీన్ని గమనించాలని యాలాల, పెద్దేముల్ కాంగ్రెస్ నేతలు సురేందర్‌రెడ్డి, హనుమంతు ముదిరాజ్, జక్కేపల్లి మహిపాల్‌యాదవ్, మంబాపూర్ నారాయణరెడ్డి, ఉప్పరి మల్లేశ్ అన్నారు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL- II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD
O.A. No. 792 of 2025
ICICI Bank Ltd. ...Applicant
And
M/s. CAPITAL PROTECTION PRIVATE LIMITED ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. M/s. Capital Protection Private Limited, Stilt 1st & 2nd Floor, 1-98/5/5, Plot No. 326/19, Patrika Nagar, Survey No. 80 to 84 Madhapur, Nalgonda- 508116, TG ...Borrower
2. Amardeep Kumar, Feel Good Homes, Gandamguda, Peeramcheru, Near Discovery School, Rangareddy- 500091, TG ...Co-Applicant ...Defendants

Please take the Summons in the Above O.A. No. 792 of 2025 filed by the Applicant for Recovery of money Rs. 1,52,43,125.00Ps/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication "Vaartha"a Telugu Daily and Hans India, a English Daily Newspaper and posted the matter on 20.11.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you the defendants are directed as under:
1) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
2) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial No. 3A of the original application;
3) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
4) You shall not transfer by way of sale, lease or, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
5) You shall be liable to account for the sale proceeds realized by the sale of secured assets of other assets and properties in the ordinary course of the business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 20.11.2025 at 10.30 A.M. at Debts Recovery Tribunal -II, 1st Floor, Triveni Complex, Abids Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should Not be granted.
Take Notice that in case of default the application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this the 24th Day of October, 2025.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT : HYDERABAD
O.A. NO. 781 OF 2025
ICICI Bank Limited ...Applicant
AND
GANTA ARUN KUMAR ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
1. Ganta Arun Kumar
S/o. G. Jyothi Kumar, Age 41, Occ: Business, Flat No. 301, Street No. 16, Beside Vasavi Public School, Himayathnagar, Hyderabad-500029 TG ...Borrower
2. Ganta Divya
D/o. Simon Barigela, Age 35, Occ: Business, Flat No. 301, Street No. 16, Beside Vasavi Public School, Himayathnagar, Hyderabad-500029 TG ...Co-Applicant
3. AV Infra Projects
Sai Shresta Enclave, Flat No. 204, Hanuman Nagar, Beside Reliance Petrol Pump, Nagole, RR Dist-500068, TG, Rangareddy- 500091, TG. ...Co-Applicant ...Defendants

Please take the summons in the above O.A.No. 781 of 2025 filed by the Applicant for Recovery of money Rs. 46,31,601.00 Ps/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VARTHA, a Telugu Daily and HANS INDIA, a English Daily) newspaper, and posted the matter on 21.11.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 21.11.2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni complex, Abids, Hyderabad- 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 24th day of October, 2025.
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal- II
Hyderabad

# ఉప్పొంగిన వాగులు


వాగు దాటేందుకు ఇబ్బంది పడుతున్న పాడిరైతులను తాడు సహాయంలో తీసుకువస్తున్న దృశ్యం

**(మొదటి పేజీ తరువాయి)**

పొలం ఉన్న రైతులు తమ పశువుల దగ్గరకు పోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలుగులు పారుతున్న కుంటలు, చెరువులు

**రెండు రోజులుగా భారీ వర్షం**

**మహేశ్వరం:** భారీ వర్షాల వల్ల కందుకూరు మండలంలోని అనేక చెరువు కుంటలు వర్షం నీరుతో నిండుకుండలా మారాయి. మండల పరిధిలోని అనేక గ్రామాల్లోని పెద్ద చెరువులతోపాటు కుంటలు వర్షం వరద నీరు భారీగా రావడంతో చెరువుకుంటలన్నీ పూర్తిగా నిండి అలుగు కాలువల ద్వారా బయటకు పోతున్నాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల మండల పరిధిలోని జైద్వారం కొత్తగూడ గన్నారం పులిమామిడి చిప్పలపల్లి పరిధిలోని పలు చెరువులు వర్షం నీటితో కళకళలాడుతున్నాయి. జైతారన్ చెరువు కొత్తగూడెం చెరువు గత నెల రోజులుగా కురిసిన వర్షాల వల్ల పెద్ద మొత్తంలో వరద నీరు వచ్చిన విషయం తెలిసిందే ఇక గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో చౌడమ్మ చెరువు కొత్తచెరువుతో పాటు పలు గ్రామాల చెరువుల నుంచి వరద నీరు ఇతర చెరువుల్లోకి భారీగా చేరుకుంటుంది. ఇక మండల పరిధిలోని మీరకంపేట్ నేదునూర్ గుమ్మడవెల్లి ఆకుల మైలారం తిమ్మాపూర్ లేమూరు మీరాఖాన్పేట్ గ్రామాల చెరువులన్నీ వర్షం నీరు రాకతో కళకళలాడుతున్నాయి. మరో రెండు రోజులు ఇలానే వర్షాలు కురిస్తే చెరువులకు గండ్లు పడే ప్రమాదం ఉందని స్థానిక రైతులు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చెరువుల మరమ్మతులు తక్షణమే చేపట్టాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


ఉధృతంగా ప్రవహిస్తున్న సుద్దపల్లి వాగు

**సురసముద్రం చెరువుకు భారీ వరద**

**ఆమనగల్లు :** పట్టణంలోని సురసముద్రం చెరువు పూర్తి స్థాయిలో నిండి అలుగు పారుతోంది. బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన వానతో చెరువులోకి భారీగా వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఉదయం నుండి అలుగు ప్రారంభమై దిగువకు ప్రవహించింది. అలాగే మేడిగడ్డ శంకర కొండ తండాల మధ్య ఉన్న కత్వ వాగు ఉధృతంగా ప్రవహించింది. రెండు ప్రాంతాల చెరువులు అలుగు పారడంతో సందర్శకుల తాకిడి మొదలైంది. కాగా తుఫాను ప్రభావంతో పంట చేలల్లో నీరు చేరి పంటలు మునిగిపోయాయి. చేతికొచ్చిన పంటలు వర్షాలకు తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

**తాత్కాలికంగా వేసిన రోడ్డు కాస్త ఫట్**

**ధారూరు :** ధారూర్ మండలంలో వర్షం దంచికొట్టింది. మంగళవారం నుంచి వర్షం కురిసింది. కోట్పల్లి ప్రాజెక్టుకు వరద భారీగా రావడంతో నాగసమందర్ బ్రిడ్జి వైపు అలుగు నీరు ప్రవహిస్తోంది. అయితే ఇటీవల కురిసిన వర్షానికి బ్రిడ్జి తెగిపోవడంతో ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలికంగా రోడ్డు వేసిన విషయం తెలిసిందే, బుధవారం కురిసిన వర్షానికి తాత్కాలికంగా వేసిన రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో అటువైపు రాకపోకల పోలీసులు నిలిపివేశారు. వర్షాలతో పంటలు పాడవుతున్నాయని రైతులు వాపోతున్నారు. వర్షం కొనసాగితే పత్తి, మొక్కజొన్న, వరి పంటలకు భారీ నష్టం వాటిల్లుతుందని రైతులు అంటున్నారు. వర్షాలతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు చేతికి వచ్చిన సమయంలో వర్షాలు రైతులకు అపార నష్టం కలిగిస్తుంది.

ప్రభుత్వం ఆదుకోవాలి

కడ్తాల్ : రెండు రోజుల కురుస్తున్న వర్షానికి భారీగా పంట నష్టం జరిగిందని కడ్తాల్ మండల వ్యాప్తంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో పూర్తిగా నష్టపోయిన మైసిగండిలో వరి పంట పూర్తిగా నేలమట్టం అయింది. పంట నష్టం వచ్చిందని రైతు యాదగిరి గౌడ్ వాపోయారు. ప్రభుత్వం రైతులపై దయవుంచి ప్రభుత్వం ఆదుకోవాలని వారు ప్రభుత్వం కోరారు.

**పత్తి తోటలు నేలమట్టం**

**నందిగామ :** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా వేసిన పంటలు నీట మునిగాయని రైతులు ఆందోళన వ్యక్తం


నిండుకుండలా తయారవుతున్న సహదేవి సముద్రం

చేస్తున్నారు.

నందిగామ మండలంలోని సిడితండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న తాటిగడ్డతండా, రంగాపూర్, మేక గూడ, పిట్టలగూడ, నరసప్పగూడ, వీర్లపల్లి, మొదల్ల గూడ, చేగూర్, వెంకమ్మగూడ, బండోని గూడ, బుగ్గోనీగూడ, ఈదులపల్లి, మామిడిపల్లి తదితర గ్రామాల పరిసర ప్రాంతాల్లో సాగు చేసిన పంటలన్నీ పనికి రాకుండా పాడైపోయాయి. పత్తి తీసే క్రమంలో వర్షం పడడంతో నల్లగా మారింది. వరి పైరు వర్షపు ధాటికి నేలమట్టమయ్యాయి, మొక్కజొన్న చేలు అడ్డం పడగా, కూరగాయ పంటలు నీట మునిగాయి. వర్షంతో రోడ్లు పూర్తిగా ధ్వంసమై గోతుల మయంగా మారింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, కార్మికులు, తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏది ఏమైనా నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**40 ఏళ్ల తర్వాత నిండిన సూర్యారావు చెరువు**

తలకొండపల్లి మండలంలో గత మంగళవారం నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షానికి మండలంలోని చెరువులు, కుంటలు సైతం పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. పెద్ద చెరువులైన వెల్జాల్ గ్రామంలోని సహదేవి సముద్రం, రాంపూర్ గ్రామంలోని సూర్యారావు చెరువు, చీపునుంతల గ్రామంలోని అమ్రాయి చెరువు, పడకల్ గ్రామంలోని పెద్ద చెరువు తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని కుంటలు సైతం పూర్తిగా నిండి అలుగు పారుతున్నాయి. మంగళవారం సాయంత్రంతో మొదలైన వర్ష బీభత్సం బుధవారం రాత్రి వరకు తగ్గుముఖం లేకుండా ఎడతెరిపి లేకుండా వర్షం కురవటంతో రైతులు వేసుకున్న పంటలు నష్టపోయే ప్రమాదం నెలకొంది. ముఖ్యంగా మండలంలో వరి, మొక్కజొన్న, పత్తి, వేరుశనగ పంటలు సైతం అధిక వర్షానికి తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. మండలంలో ఇటీవల వేరుశనగ పంట వేసినా రైతులు తమ పంటలు దెబ్బ



అలుగు పారుతున్న ఆమనగల్లు సురసముద్రం


దిగువకు ప్రవహిస్తున్న మేడిగడ్డ కత్వవాగు

తినే


రాంపూర్ గ్రామంలో అలుగు పారుతున్న సూర్యారావు చెరువు

ప్రమాదం ఉందని, ఏపుగా పెరిగే కలుపుతూ అధికంగా నష్టపోయే ప్రమాదం ఉన్నట్లు ఆయా గ్రామాల రైతులు వెలిబుచ్చుతున్నారు. మండలంలోని అతిపెద్ద చెరువు అయినా వెల్జాల్ గ్రామంలోని సూర్యారావు చెరువు గత 40 సంవత్సరాలుగా చెరువు నిండకపోవడంతో, బుధవారం కురిసిన భారీ వర్షానికి చెరువు నిండే స్థాయికి నీరు చేరుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు చెరువు వద్దకు వచ్చి వీక్షి స్తుండడం ఆశ్చర్యం కలిగిస్తుంది. రాంపూర్ గ్రామంలోని సూర్యారావు సూర్యరావు చెరువు, చీపునుంతలలోని అమ్రాయి చెరువులో పూర్తిగా నిండి అలుగు పారాయి. పడకల్ గ్రామంలోని పెద్ద


మహేశ్వరంలో అలుగులు పారుతున్న కుంటలు, చెరువులు

చెరువు, మహమ్మద్ ఖాన్ చెరువులు సైతం అలుగు పారేందుకు సిద్ధంగా నిండుకుండలా తయారయ్యాయి. ఇంకా అనేక గ్రామాల్లో మిగిలిపోయిన చిన్న చిన్న కుంటలు సైతం పూర్తిగా నిండిపోయి అలుగు పారుతునడంతో ఒక పక్క పంటచేలు నష్టపోతున్న మరో వంక కుంటల సైతం పూర్తిగా నిండిపోవడంతో రైతులు ప్రజల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి.

మండలంలో కురిసిన భారీ వర్షానికి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుచున్నారు. మండలంలో వరి,


నాగసముందర్ బ్రిడ్జీపై నుంచి ప్రవహిస్తున్న వరదనీర


నందిగామ మండలం సిడితండాలో వర్షానికి నీలమటమైన వరి పంట


చీపునుంతల గ్రామంలో పొంగుతున్న అమ్రాయి చెరువు

పత్తి,

మండలంలో వరి పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటల కు నష్టం వాటిల్లినట్లు ఆయా గ్రామాల రైతులు తెలపడంతో అధికారులు స్పందించినష్టనష్టపోయిన పంటల వివరాలను గుర్తించి రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

**కూలిన నిరుపేద ఇల్లు**

తలకొండపల్లి మండల కేంద్రంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వర్షానికి తలకొండపల్లి గ్రామానికి చెందిన నీలకంఠం బిక్షపతి ఇల్లు కూలిపోయింది. బుధవారం ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ కుమార్ గ్రామ కార్యదర్శి సత్యము సందర్శించి కూలిపోయిన ఇంటి వివరాలను తెలుసుకొని అధికారులకు నివేదికలు అందజేశారు.

**పాలమూరుకు రాకపోకలు బంద్ !**

**కొందుర్గు :** తుపాన్ వర్షం తాకిడికి రోడ్ కొట్టుకొనిపోవడముతో పాలమూరు జిల్లా కేంద్రానికి రాకపోకలు బంద్ అయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న మెంథా తుఫాన్ తాకిడికి మండల పరిధిలోని నవపేట్ రోడ్‌లో గల తంగళ్ళపల్లి వాగు మధ్యలో కొట్టుకొని పోవడంతో బుధవారం నాడు పాలమూరు జిల్లా కేంద్రానికి వెళ్లే వాహనాలు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తంగళ్ళపల్లి వాగులో ఉన్న కాజ్వే వంతెన స్థానంలో పెద్ద వంతెనను నిర్మించుటకుగాను గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో సదరు కాంట్రాక్టర్ ఆ కాజువే వంతెనను కూలగొట్టారు. అప్పట్లో ఆ కాంట్రాక్టర్ రోడ్డు ఇరువైపులా చదును చేసి పనులను ప్రారంభించారు. ఇక వంతెన నిర్మాణం ప్రారంభమై నిర్మాణం పూర్తిస్తుందని మండల ప్రజలు ఎంతోసంతోషపడ్డారు. అప్పట్లో జరిగిన ఎన్నికల్లో అనంతరం రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆ కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళ్లిపోయారు. అప్పటినుండి ఇప్పటివరకు గత రెండు సంవత్సరాలుగా అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి వాగుపై తాత్కాలిక సిమెంట్ పైపులు వేసి మట్టి రోడ్డు నిర్మించారు. గత రెండు రోజుల కురుస్తున్న వర్షానికి పైపులపై ఉన్న మట్టి మొత్తం కొట్టుకపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దాంతో మహబూబ్నగర్ జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రయాణికులు వెళ్లలేకపోయారు. ఇంకా మండల కేంద్రానికి కావాల్సిన ఆగిరాల, వెంకిర్యాల, పాత ఆగిరాలతోపాటు పలుతండాల ప్రజల ఫరూక్నగర్ జిల్లెడు చౌదర్ గూడెం మండలాల ద్వారా కొందురుకు వచ్చి పనులను చేసుకుని వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మండల ప్రజల చిరకాల వాంఛ అయిన తంగేడి పల్లి వాగుపై వంతెన నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## నోటికాడ కూడు నేల పాలైందయ్యా..

**మొయినాబాద్ రైతుల గగ్గోలు**

**మొయినాబాద్ :** మొంథా తుఫానుతోను వచ్చి రైతుల కొంప ముంచుతోంది. చెరువులు మత్తడి దుంకుతున్నాయి, మొయినాబాద్ మండలంలోని పత్తి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. మండలంలో సుమారుగా 5800 ఎకరాల్లో రైతులు వరినాట్లునాటారు, దాదాపు 750 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. పొట్టకొచ్చి.. ఏపుగా పెరిగిన వరి పైర్లు ఈదురుగాలుల వలన విరిగి నేలకొరిగాయి. మంగళవారం సాయంకాలంగా మోస్తారుగా ప్రారంభమైన వర్షాలు, జోరుగా పడి, రైతులకు నష్టం కలిగిస్తున్నాయి. బుధవారం వర్షం కారణంగా రోడ్లన్నీ నిర్మానుషంగా మారాయి. పండించిన కూరగాయలు నీటి పాలౌతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ముందుకు వచ్చి ఆదుకోవాలని



వర్షానికి తడిసిన పైర్లపై రైతులకు సూచనలు ఇస్తున్న మండల వ్యవసాయ అధికారి అనురాధ

వేడుకుంటున్నారు, మొయినాబాద్ మండలంలోని రైతులు వేసిన పంటలు కంది 850 ఎకరాలు, మొక్కజొన్న, 360 ఎకరాలు, కూరగాయాలు, పూవ్వులు, దాదాపు 2వేల ఎకరాలు దెబ్బతిన్నాయని ఆందోళన చెందుతున్నారు, నోటికాడి కూడ నేల పాలయ్యేవిధంగా మారిందని రైతులు దిగులు పడుతున్నారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

**వరి పైరును కాపాడుకోండిలా..**

తుఫాను కారణంగా రైతులకు నష్టం కలుగుతుందని, వరి రైతులు నారుమడిలో నీరు నిల్వలేకుండా, ఎప్పటికప్పుడు నీటిని తరలించాలని, వొరిగి పడిన వరిని పైకి కట్టడం ద్వార కొంత మేరకు నష్టాన్ని తగ్గించుకోవచ్చని, పత్తి రైతులు వర్షాలు ఆగి, పత్తి ఆరిన తరువాతే వాటి తీయ్యాలని, వర్షాలు ఆగేంతవరకు బోరు మోటర్లు, జోలికి వెల్లకూడదని, కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉందని, రైతులకు సూచన చేశారు.

**మండల వ్యవసాయ అధికారి, అనురాధ**

# సగానికి సగం వర్షార్పణం

**(మొదటిపేజీ తరువాయి)**

వ్యక్తం చేస్తున్నారు. పత్తి కోతలు ఆరంభించి నెలరోజులైనప్పటికి దాదాపు పది నుండి 20 శాతం కూడా పత్తికోతలు పూర్తిచేయలేదని మిగితా 80 శాతం పంట పొలాల్లోనే ఉండిపోయిందని, ఎడతెరపి లేని మొంథా వర్షాల కారణంగా పత్తి తడిసిపోవడమే కాకుండా పత్తిలోని గింజ తడిసిపోయి మొలకెత్తే ప్రమాదముందని దీంతో పత్తి అమ్మకాలు సగానికి సగం పడిపోయే ప్రమాదముందని పత్తిరైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో దాదాపు 3లక్షల50వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారని ఇందులో దాదాపు 3 లక్షల ఎకరాలు ఈ వర్షాల తాకిడికి పూర్తిగా దెబ్బతిందని రైతులు వాపోతున్నారు. దీంతో వందలాది కోట్ల నష్టం వాటిల్లిందని, ప్రస్తుతం పత్తి క్వింటాళ్లుకు సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) రూ.8వేల110లకు మద్దతు ధర ప్రకటించగా మార్కెట్‌లో ప్రైవేటు వ్యాపారులు మాత్రం రూ.4వేల నుండి 5వేల మధ్యన కొనుగోలు చేస్తున్నారని, దీంతో సగానికి సగం తాము మద్దతు ధర కోల్పోయే ప్రమాదం ఈ వర్షాల వల్ల ఏర్పడింది. ఈ మొంథా తుఫాను వర్షాల వల్ల తడిసిపోయిన పత్తిని కొనుగోలు చేయడానికి వ్యాపారులు ఇక ముందుకు రారని, కేవలం సీసీఐ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తే తాము కొంత నష్టంలో నుండి బయటపడుతామని రైతులు పేర్కొంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పత్తితో పాటు లక్ష 10వేల ఎకరాలు వరిసాగు కూడా వేస్తున్నారని వరిపంటకు అంతపెద్ద నష్టం వాటిల్లదని, మొక్క జొన్న 68వేల ఎకరాల్లో సాగుచేస్తున్నారని, మరో రెండు రోజులు ఇలానే వర్షాలు కురిస్తే మొక్కజొన్న పంటకు కూడా నష్టం వాటిల్లే ప్రమాదముందని రైతులు తెలిపారు. జిల్లాలో కంది సాగు 14వేల ఎకరాల్లో సాగుచేస్తున్నారని, ఇక జిల్లావ్యాప్తంగా కూరగాయల పంటలు పూర్తిగా వర్షాల భారీన పడి పూత, కాత రాలిపోవడంతో పాటు వర్షాలకు భారీ తెగుళ్ల వ్యాపించే ప్రమాదముందని దీంతో కూరగాయలు పంటలు పూర్తిగా దెబ్బతినే అవకాశముందని విచారం వ్యక్తం చేస్తున్నారు.

ఇక జిల్లాలో మొంథా తుఫాను వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలపై జిల్లాలోని వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో మండలాలు, గ్రామాల్లో సందర్శించలేదనే విమర్శలు వెల్లువెతుతున్నాయి. జిల్లాస్థాయి, మండల స్థాయి అధికారులు మాత్రం పంటనష్టం, వర్షాల వల్ల ఏర్పడుతున్న తెగుళ్ల నష్టనివారణ సమాచారం ఇవ్వడానికి కొంత వెనుకడుగు వేస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా వ్యవసాయాధికారులు, మండల వ్యవసాయాధికారులు మండలాలు, నియోజకవర్గాల్లో తక్షణమే పర్యటించి రైతులకు తగిన న్యాయం చేయాలని పలు గ్రామాల రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.


వర్షానికి తడిసిన పత్తి కాయలు పగిలిపోతున్న దృశ్యం

# సర్వేయర్లు వస్తున్నారు

**(మొదటి పేజీ తరువాయి)**

దరఖాస్తు చేసుకున్నారు. సర్వేయర్లు ఎప్పుడు వస్తారో తెలియక నెలల తరబడి వారి కోసం నిరీక్షిస్తున్నారు. దశాబ్దకాలంగా గ్రామాలు ,పట్టణ ప్రాంతాల్లో భూక్రయ,విక్రయాలు పెరిగిపోయాయి.ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత రికార్డుకు, భూ కొలతతల్లో చాలా వ్యత్యాసాలు వస్తున్నాయి.కొందరికి భూమి తక్కువగా ఉంటే రికార్డులో ఎక్కువ ఉంటుంది.మరి కొందరికి ఎక్కువ ఉంటే తక్కువ విస్తీర్ణ నమోదు అయింది. ఫలితంగా హద్దుల పక్కనే ఉన్న రైతుల మధ్య వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. భూములు కొనుగోలు సమయంలో ఈ తేడలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.దీంతో కొనుగోలు చేసిన వారు తాము ఖరిదు చేసిన దానికంటే భూమి తక్కువగా ఉందటూ రెవిన్యూ,భూ కొలతల శాఖ అదికారులకు ప్రభుత్వ నిర్ధేశించిన రుసుం చెలించి మీ సేవలలో దరఖాస్తులు చేసుకుంటున్నారు.జిల్లాలో అవసరాల మేరకు భూకొలతల అధికారులు లేకపోవడంతో కొలుతలకోసం ఎదురుచూడాల్సి వస్తుంది.

**తప్పనున్న సర్వేయర్ల బాధలు**

ప్రభుత్వం భూ భారతి చట్టం ద్వారా భూ వివాదాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం భావించి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం చేపటింది.వారందరికీ మే 26 నుంచి 50 రోజుల పాటు మూడు విడతల్లో వారికి శిక్షణ అందించారు.థియరీ, టిప్పన్ ప్లాటింగ్, ఫీల్డ్ లెవల్లో శిక్షణ పూర్తి చేశారు. మండల సర్వేయర్ కింద ప్రత్యేక శిక్షణ ఇప్పించారు. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారంద రికీ తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ద్వారా లైసెన్సులు జారీ చేశారు. జిల్లాకు 330మంది లైసెన్స్డ సర్వేయర్లు వస్తున్నారు.ఇందులో మహిళా సర్వేయర్లు కూడా ఉన్నారు.

**సర్వే మ్యాప్ ఉంటేనే రిజిస్ట్రేషన్...**

"గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ను తీసుకువచ్చిన విషయం తెలిసిందే.ఎటువంటి మ్యానువల్ రికార్డులు లేకుండా స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాత మండల రెవెన్యూ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేశారు.ధరణిలో చోటు చేసుకున్న పొరపాట్ల సవరణ కోసం బాధిత రైతులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే భూ రికార్డులకు భద్రత లేకపోవడంతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ధరణిని రద్దు చేసి భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది.దీని ద్వారా ఆన్లైన్లో భూముల రిజిస్ట్రేషన్లు చేయడంతో పాటు మ్యానువల్ రికార్డులను భద్రపర్చడం, సాదాబైనామాల ద్వారా భూముల క్రమబద్ధీ కరణ,తదితర అంశాల్లో అనేక మార్పులుతీసుక వచ్చారు.భూముల రిజిస్ట్రేషన్లు చేసేటప్పుడు తప్పనిసరిగా ఆ భూమిని సర్వే చేయించి అధీకృత మ్యాపును జత చేయాల్సి ఉంటుంది.

రిజిస్ట్రేషన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వెంటనే లైసెన్స్‌డ్స్ సర్వేయర్ ద్వారా సర్వే చేయిస్తారు. దానిని రెగ్యులర్ సర్వేయర్ ధ్రువీకరించిన తర్వాత రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. సర్వేయర్ల నియామకాలతో భూముల సర్వేకు ఇక నుంచి భూపట్టాదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన కష్టాలు తప్పనున్నాయి.

**ఖాళీగా డిప్యూటీ సర్వేయర్ పోస్టులు**

రంగారెడ్డి జిల్లా సర్వే కార్యాలయంలో ఉద్యోగ సిబ్బంది కొరత కారణంగా ఇబ్బందులు తప్పటం లేదు. 30మంది ఉద్యోగ సిబ్బంది మంజూరు ఉండగా ప్రస్తుతం 18 మంది విధులు నిర్వహిస్తున్నారు. 12 డిప్యూటీ సర్వేయర్ల పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. మండల స్థాయిలోనే కాకుండా జిల్లా స్థాయిలోని అసిస్టెంట్ డైరెక్టర్(ఏడీ) కార్యాలయంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.వీరు పూర్తిగా మండల సర్వేయర్లపైనే ఆధారపడుతున్నారు.ఏడీ పరిధిలో ఇద్దరు ఇన్స్పెక్టర్లు ఉండాలి.

మండల స్థాయిలో పరిష్కారం కాని వివాదాస్పద భూముల సర్వే కోసం అధికంగా ఫిర్యాదులు ఏడీ వద్దకు వస్తున్నాయి.ఇన్స్పె క్టర్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి రిపోర్టు ఇవ్వాల్సి ఉంది. జిల్లాలో ఇన్స్పెక్టర్లు లేకపోవడంతో ఆయా పనులు సైతం ఏడీ చేయాల్సి వస్తుంది.ఫలితంగా రైతుల సమస్యలు సకాలంలో పరిష్కారానికి నోచుకోవడం లేదు. భూసర్వే కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసి,రిపోర్టుల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.

